# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 197 | వరంగల్ | శనివారం, 25 ఏప్రిల్ 2026 | పేజీలు : 02









# సజావుగా ధాన్యం కొనుగోలు

■ **జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**జనగామ, పాలకుర్తి వాణి :** రైతులకు ఇబ్బంది లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జనగామ మండలం ఓబుళ కేశవ పురంలో ఏర్పాటు చేసిన ఐకేపీ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికం గా సందర్శించి కొనుగోలు పద్ధతిని పరిశీలించారు.

ఇంటింటి అవగాహనతో మలేరియా నియంత్రణ సాధ్యం

జనగామ: మలేరియా నియంత్రణకు ఇంటింటి అవగాహనతోనే సాధ్యమని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. శుక్రవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్యారోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా చేపట్టే కార్యక్రమాలపై కలెక్టర్ సందీప్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్ష సమావేశంలో డీఎంహెచ్ఓ మల్లికార్జున రావు, డీపీఓ వెంకట్ రెడ్డి, జెడ్పీ సీఈవోn రంగా రావు, జనగామ, ఘనపూర్ (స్టేషన్) మునిసిపల్ మేనేజర్లు రాములు, సత్యనారాయణ, డీడబ్ల్యూఓ కోదండరాములు, విద్యా శాఖ ఏడీ శ్రీనివాస్, సీపీఓ చినకోట్యా నాయక్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 5న హిందూ సమ్మేళన సమావేశం.

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగాం జిల్లా కేంద్రంలో బాలాజీ నగర్ ఎల్లమ్మ గుడి వద్ద హిందూ సమ్మేళన సమితి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. బాలాజీ నగర్,సాయి నగర్ కురుమవాడ బస్తీల హిందూ సమ్మేళ కమిటీని ఏర్పాటు చేశారు. ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యదర్శి దొంతుల శేఖర్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో సమితి సభ్యులు కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దూడల రమేష్, ప్రధాన కార్యదర్శిగా బేలిదే శ్రీధర్, గౌరవ అధ్యక్షులుగా ఫకీరు యాదగిరి రెడ్డి, కోశాధికారిగా బత్తిని చొక్కయ్య మహిళా ప్రముఖుగా దూడల శోభారాణి,భూదారపు లావణ్య కార్యదర్శులుగా పోగుల జైపాల్ రెడ్డి, దోసపాటి శ్రీనివాస్,గోపగోని ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా కాంటూరి అంజాజి, కాముని రాము, ప్రచార కార్యదర్శిగా పిట్టల గణేష్ ను ఎన్నుకున్నారు. మే 5వ తేదీన మంగళవారం ఉదయం 10 గంటలకు సాయిరాం కన్వెన్షన్ లో సమ్మేళనము జరుగుతుందని, సమ్మేళన సమితి అధ్యక్ష కార్యదర్శులు తెలిపారు. హిందువులందరూ పెద్ద సంఖ్యలో సమ్మేళనంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ ఇట్టబోయిన రాజు, గొల్లపల్లి వెంకటరత్నం, వేముల సదానందం, సత్యం తో పాటు పలువురు బస్తీ వాసులు పాల్గొన్నారు.




WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745






# చాకలి ఐలమ్మ కూడలి వద్ద చలివేంద్రం ప్రారంభం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** మేజర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పాలకుర్తి మండల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని చాకలి ఐలమ్మ కూడలి వద్ద చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఎండాకాలంలో ప్రయాణికులు, గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు తదితరులు దాహార్తిని తీర్చుకునేందుకు ఈ చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ సర్పంచ్ కమ్మగాని విజయ నాగన్న గౌడ్ తెలిపారు. ఉపసర్పంచ్ గాదెపాక కిరణ్, గ్రామ కార్యదర్శి రుబీనా, వార్డు సభ్యులు మామిండ్ల కవితా శోభన్ బాబు, దాసరి అనూష మధు, సలేంద్ర కళ్యాణి సందీప్, వీరమనేని హనుమంతరావు, కామారపు సునీల్, సలేంద్ర రమాసోమన్న ,కమ్మగాని సుధాకర్ గౌడ్, కమ్మగాని శ్రీకాంత్ గౌడ్, కత్తి దస్తగిరి పాల్గొన్నారు.



# వాటర్ మెన్ కుటుంబానికి ఆర్థిక సాయం

**పాలకుర్తి, పాలకుర్తి వాణి:** గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్ లో వుండి ఇంటికి వచ్చిన బాధిత కుటుంబ సభ్యునికి పాలకుర్తి గ్రామపంచాయతీ సభ్యులు అండగా నిలిచారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయితీ వాటర్ మెన్ మహేష్ క్షేమాలు వారు స్వయంగా తెలుసుకున్నారు. పాలకవర్గ సభ్యులందరూ ఆయన నివాసానికి వెళ్లి, బాగోగులు విచారించి, 20000 సాయం అందించారు. సర్పంచి విజయ నాగన్న గౌడ్, ఉప సర్పంచ్ కిరణ్ కుమార్, వార్డు సభ్యులు సలేంద్ర రమ, మామిళ్ళ కవిత శోభన్, సుధాకర్ గౌడ్, కత్తి దస్తగిరి, హనుమంతరావు, కమ్మగాని శ్రీకాంత్, కామారపు సునీల్, సలేంద్ర సందీప్ పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు
# కడియం పరామర్శ

**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘనపూర్ : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోని జఫర్ గడ్ మండలం సూరారం గ్రామ మాజీ సర్పంచ్ వాజీరు రాజేశ్వర్ రావు మరణించగా, ఎమ్మెల్యే కడియం శ్రీహరి నివాళులు అర్పించారు. రాజేశ్వర్ రావు పార్థివ దేహానికి పూలమాల వేసి అంజలి ఘటించిన అనంతరం, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త తుమ్మల రాజశేఖర్ మృతి చెందగా, ఆయన పార్థివ దేహాన్ని కడియం శ్రీహరి సందర్శించారు. రాజశేఖర్ నివాళులు అర్పించి, పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే ఆయన ఆకస్మిక మరణం బాధాకరమని పేర్కొన్నారు. రాజశేఖర్ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని భరోసా ఇస్తూ ఆర్థిక సహాయం అందజేశారు.**

## ఘనంగా జాతీయ పంచాయతీ
# దినోత్సవ వేడుకలు



**పాలకుర్తి వాణి, లింగాలఘణపురం** : జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నర్సింగ రామకృష్ణ అధ్యక్షతన గ్రామ సభ ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సర్పంచ్ జాతీయ జెండాను ఆవిష్కరించి, పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రాముఖ్యతను వివరించారు.సర్పంచ్ నర్సింగ రామకృష్ణ మాట్లాడుతూ..."భారత ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయతీలకు అత్యంత కీలకమైన స్థానం ఉంది. గ్రామ పంచాయతీలు సక్రమంగా నిర్వహించబడినప్పుడే దేశం ప్రగతి పథంలో పయనిస్తుంది. ప్రతి గ్రామం అభివృద్ధి చెందినప్పుడే నవభారత నిర్మాణం సాధ్యమవుతుంది. గ్రామ సభల ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి, పారదర్శకమైన పాలన అందించడమే మా లక్ష్యం" అని ఆయన పేర్కొన్నారు. అనంతరం గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న వారందరికీ పంచాయతీరాజ్ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.పాల్గొన్న అధికారులు మరియు ప్రముఖులు...ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రాజు, ఏఎన్ఎం సంపూర్ణ మేడం పాల్గొన్నారు. గ్రామాభివృద్ధిలో అధికారుల సమన్వయం ప్రశంసనీయమని సర్పంచ్ కొనియాడారు.విడిసి చైర్మన్ బత్తిని అశోక్ గౌడ్, స్టాండింగ్ కమిటీ సభ్యులు గుర్రం బాలరాజు గౌడ్, కుర్రేముల రమేష్ గౌడ్, చిట్ల తిరుమల రెడ్డి, కొయ్యడ రామచంద్ర గౌడ్ తో పాటు ప్రముఖ నాయకులు కొయ్యడ రామలింగ గౌడ్, దామెర ప్రభాకర్, కొత్తకొండ గంగాధర్, జిగురు ఉపేందర్, పెరబోయిన భారతీ,అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# జనగామలో డీపీఏసీ సమావేశం

**పాలకుర్తి వాణి, జనగామ :** జనగామ జిల్లా కేంద్రంలోని డీసీసీ కార్యాలయంలో ఈరోజు జిల్లా రాజకీయ సలహా కమిటీ డిపిఏసి సమావేశం అత్యంత విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మి నారాయణ అధ్యక్షత వహించారు.పార్టీ బలోపేతం భవిష్యత్ ప్రణాళిక...సమావేశంలో భాగంగా పార్టీ బలోపేతంపై విస్తృత చర్చ జరిగింది. జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిల్లో కమిటీల ఏర్పాటును త్వరితగతిన పూర్తి చేయాలని నాయకులు నిర్ణయించారు. రాబోయే కాలంలో ప్రజల సమస్యలను నేరుగా క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని నాయకులకు పిలుపునిచ్చారు.గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత - ఒక చారిత్రాత్మక నిర్ణయం: ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం గిగ్ వర్కర్ల పట్ల తీసుకున్న నిర్ణయాన్ని చారిత్రాత్మకమైనదిగా అభివర్ణించారు.స్విగ్గి, జొమాటో,డెలివరీ బాయ్స్ మరియు ఓలా, ఉబెర్,వంటి రైడ్‌షేర్ డ్రైవర్లను ప్రత్యేక కార్మిక వర్గంగా గుర్తించడం ద్వారా వారికి కింది ప్రయోజనాలు చేకూరనున్నాయి.ఆరోగ్య బీమా,ప్రమాద బీమా,పెన్షన్ సదుపాయం,ఈ సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి జిల్లా కాంగ్రెస్ కమిటీ తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కడకంచి బాలమణి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీణ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బోనాసి క్రాంతి, సేవాదళ్ అధ్యక్షుడు పారుపల్లి ప్రభాకర్, మైనారిటీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ జాఫర్ షరీఫ్, ఆర్జీపీటీఎస్ జిల్లా అధ్యక్షులు సాధం మనోహర్, ఆదివాసీ సెల్ అధ్యక్షుడు నునావత్ సుమన్ నాయక్, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341